GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : సోమవారం- డిసెంబర్ 25-2023 పేజీలు : 3

పల్లె పల్లెలో కాంగ్రెస్ 'ప్రజా పాలన'

28 నుండి జనవరి 6వ వరకు గ్రామ, వార్డు సభలు

-నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

-డ్రగ్స్ అనే మాట వినపడొద్దు

-ప్రతీ దరఖాస్తుకి ప్రత్యేకమైన నెంబర్

-జిల్లా ఉన్నతాధికారులకు సీఎం ఆదేశం

టీ మీడియా, డిసెంబర్ 24, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీల సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం%శా% ఇప్పటికే హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రజావాణిని జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో మరింత పకడ్బందీగా నిర్వహించడానికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఈ కలెక్టర్ల సమావేశంలో సీఎం ప్రకటించారు. దీనితోపాటు, ఆర్థిక సాధికారిత కల్పించడం ద్వారా సామాజిక న్యాయం కల్పించేందుకై ప్రకటించిన ఆరు హామీల అమలుపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే డాక్టర్ బిఆర్అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ లోపాలను ఆరికట్టడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు, పాలనా యంత్రాంగాన్ని గ్రామ స్థాయికి తీసుకొని పోయే 'ప్రజా పాలన' కార్యక్రమాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారుతొలి సమావేశంలోనే కలెక్టర్లు, ఎస్పీలకు వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినపడొద్దన్నారు. డ్రగ్స్ వల్ల తెలంగాణకు పంజాబ్ గతే పట్టేలా ఉందని.. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేదిలేదని, ఇష్టం లేని వాళ్లు బాధ్యతల నుంచి తప్పుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే.. భూకబ్జాదారులు, నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో సభల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం. 2 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సా. 5 గంటల వరకు ప్రజా పాలన సభలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ ఫలాలు దక్కేలా పాలనా యంత్రాంగాన్ని గ్రామ స్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రభుత్వ పనితీరును మరింత మెరుగుపర్చడం, జవాబుదారిగా ఉండేందుకై ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు. డిసెంబర్ 28వ తేదీ నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు సెలవు రోజులు మినహాయించి మొత్తం 8 రోజులపాటు ఈ ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తారు. అన్ని

గ్రామ పంచాయితీలు, మున్సిపల్ వార్డులలో రోజుకు రెండు చొప్పున అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తాయి. ఈ ప్రజాపాలన కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం తోపాటు సంబంధిత ప్రజా ప్రతినిధులందరూ విధిగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటారు. ఈగ్రామ సభల్లో వచ్చిన ప్రతీ దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలించడానికి ఒక్కోదానికి ఒక్కొక్క ప్రత్యేకమైన నెంబర్ ఇవ్వడంతోపాటు వాటిని కంప్యూటరైజ్ చేస్తారు. సచివాలయంలో జరిగిన ఈ కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డబ్ల్యుఎఫ్ఐ కొత్త పాలక కమిటీని
సస్పెండ్ చేసిన కేంద్రం

టీ మీడియా, డిసెంబర్ 24, న్యూఢిల్లీ :
కొత్తగా ఎన్నికైన సంజయ్ సింగ్ నేతృత్వంలోని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) పాలక కమిటీని కేంద్రం సస్పెండ్ చేసింది. కొత్తగా ఎన్నికైన సంఘం తొందరపాటు నిర్ణయాలను తీసుకుందని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో పేర్కొంది. డబ్ల్యుఎఫ్ఐలో ఇప్పటికే ఉన్న నియమాలు మరియు నిబంధనలను పూర్తిగా విస్మరించిందని తెలిపింది. అండర్ 15 మరియు అండర్ 20 నేషనల్స్ యుపిలోని గోండా జిల్లా నందినీ నగర్‌లో ఈ ఏడాది చివరలో జరుగుతాయని డబ్ల్యుఎఫ్ఐ కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు సంజయ్ సింగ్ డిసెంబర్ 21న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన నిబంధనలకు విరుద్ధమని క్రీడా శాఖ ప్రకటించింది. జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు 15 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ఇది తొందరపాటు చర్య అని మండిపడింది. " కొత్త పాలకమండలి డబ్ల్యుఎఫ్ఐ రాజ్యాంగాన్ని అనుసరించలేదు. మేము ఫెడరేషన్‌ను రద్దు చేయలేదు. కానీ తదుపరి ఆదేశాల వరకు సస్పెండ్ చేస్తున్నాము. వారు విధి విధానాలు మరియు నిబంధనలు అనుసరించాలి " అని క్రీడా మంత్రిత్వ శాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు. డబ్ల్యుఎఫ్ఐ రాజాంగ పీఠికలోని క్లాజ్ 3 (ఇ) ప్రకారం.. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్లుడబ్ల్యు) ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎంపిక చేసిన ప్రదేశాల్లో మాత్రమే సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ రెజ్లింగ్ పోటీలను నిర్వహించాల్సి వుందని, అందుకు విరుద్ధంగా ప్రకటన చేయడంతో కొత్త ప్యానెల్‌ను సస్పెండ్ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రెండు రోజుల క్రితం జరిగిన డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికపై రెజ్లర్లు ఆందోళన వ్యక్తం చేశారు. రెజ్లర్లపై వేధింపులు కొనసాగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాను రెజ్లింగ్ నుండి వైదొలుగుతున్నట్లు సాక్షి మాలిక్ ప్రకటించారు. మరో రెజ్లర్ బజరంగ్ పునియా పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కిచ్చేశారు.

52 శాతం పెరిగిన కోవిడ్ కొత్త కేసులు

- డబ్ల్యుహెచ్ఓ వెల్లడి

టీ మీడియా, డిసెంబర్ 24, న్యూఢిల్లీ :



గత నెల రోజులుగా ప్రపంచవ్యాప్తంగా కొత్త కోవిడ్ కేసుల సంఖ్య 52 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) వెల్లడించింది. 8,50,000కు పైగా కొత్త కేసులు నమోదయ్యాయని తెలిపింది. అయితే, గత 28 రోజుల కాలంతో పోలిస్తే, కొత్త మరణాల సంఖ్య 8శాతం తగ్గింది. 3వేల మంది ఈ కాలంలో మరణించారని డబ్ల్యుహెచ్ఓ తన తాజా ప్రకటనలో తెలిపింది. కోవిడ్ మొదటిసారి తలెత్తినప్పటి నుండి తాజాగా డిసెంబరు 17 వరకు 77.2 కోట్ల మందికి కోవిడ్ వచ్చింది. దాదాపు 7 కోట్ల మరణాలు సంభవించాయి. 118000 మంది ఆస్పత్రి పాలయ్యారని, 1600కి పైగా ఐసియులు ఏర్పాటు చేశారని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. అంటే ప్రపంచవ్యాప్తంగా వరుసగా 23, 51 శాతం కేసులు పెరిగాయని తెలిపింది. అయితే ప్రస్తుతం వేస్తున్న వ్యాక్సిన్లు అన్ని రకాల తీవ్ర వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తున్నాయని ఆ ప్రకటన తెలిపింది. కోవిడ్ వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా ఫ్లూ, ఆర్ఎస్వి, పిల్లల్లో చిన్నతనంలో వచ్చే న్యుమోనియా వంటి వ్యాధులు బాగా పెరుగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో వున్న సాధనాలను ఉపయోగించి ఇన్ఫెక్షన్లు, తీవ్ర వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డబ్ల్యుహెచ్ఓ ఆదేశించింది.

ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులు

-సీఎస్ ఆదేశాలు..

టీ మీడియా, డిసెంబర్ 24, హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్షలు, సమావేశాలు జరుపుతున్నారు. ప్రజలకు సంపూర్ణ సంక్షేమం అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీం తమ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా భేటి అవుతున్నారు. శాఖపరమైన లోపాలను, సంక్షేమ పథకాల అమలుపై చర్చిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా ఇన్‌ఛార్జులను నియమించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదే క్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమించారు. నియమితులైన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు హైదరాబాద్ పొన్నం ప్రభాకర్. రంగారెడ్డి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు. మహబూబ్‌నగర్ దామోదర రాజనర్సింహ. కరీంనగర్ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఖమ్మం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. వరంగల్- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. నల్గొండ తుమ్మల నాగేశ్వరరావు. నిజామాబాద్- జూపల్లి కృష్ణారావు. మెదక్ కొండా సురేఖ. ఆదిలాబాద్ సీతక్క.

దేశంలోనే అత్యధికంగా
భూగర్భ జలాలు పెంచిన ఘనత కేసీఆర్‌ది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ మీడియా, డిసెంబర్ 24, హైదరాబాద్ :
సాగునీటి రంగంపై తాము చేసిన ఖర్చు రూ. 1.76 లక్షల కోట్లని, ఆ ఖర్చుతో తాము ఎన్నో నూతన ప్రాజెక్టులు నిర్మించామని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశామని, లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు ఇంటింటికి తాగునీటి సదుపాయం కల్పించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి శ్వేతపత్రం పేరుతో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 'మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన్నాడు పాలమూరు జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ఈ మూడు పెండింగ్ ప్రాజెక్టులుగా ఉండేవి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఒక్క పాలమూరు జిల్లాలోనే 6 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చింది. అందుకు కేవలం రూ. 3 వేల కోట్లు ఖర్చు చేసింది. అంతేగాక పదేళ్లలో మేం 204 టీఎంసీల రిజర్వాయర్లను నిర్మించాం. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ, కాళేశ్వరం మూడు కలిపి 204 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఈ ప్రాజెక్టులకు కాలువలు ఏర్పాటు చేస్తే రాష్ట్రం మొత్తంలో 50 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు. కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో రూ. 1000 కోట్ల ఖర్చుతో రివర్స్ పంపింగ్ చేస్తే.. కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట, డోర్నకల్, మహబూబాబ్, పాలకుర్తి ఏరియాలకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందుతున్నది. అలాంటి కాళేశ్వరంలో ఒక్క బరాజ్‌లో ఏదో జరిగితే.. ప్రాజెక్టు మొత్తమే లోపభూయిష్టంగా ఉన్నదని బట్టకాల్చి మీద వేస్తున్నరు' అని కేటీఆర్ ఆరోపించారు.

'దేశంలోనే అత్యధికంగా భూగర్భ జలాలు పెంచిన ఘనత కేసీఆర్‌ది. తెలంగాణలో భూగర్భ జలాలు ఆరు మీటర్లు పెరిగినయ్. ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటిని అందించి మహిళలు నీళ్లకోసం కిలోమీటర్ల దూరం నడిచే దుస్థితి తప్పించినం. ఈ పనులన్నింటికి ఎట్ల వెలగడ్తరని నేను ప్రశ్నిస్తున్నా. కాళ్వేరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులో చిన్న లోపం తలెత్తితే ప్రాజెక్టు మొత్తాన్నే బద్నాం చేస్తున్నరు. ప్రాజెక్టులో నిజంగా లోపాలు ఉంటే ఎంక్వయిరీ చేయించండి. ఏ విచారణకైనా మేం సిద్ధంగా ఉన్నాం. మీకేమైనా కక్ష ఉంటే మాపై తీర్చుకోండి. అంతేతప్ప రాష్ట్రానికే తలమానికమైనా ప్రాజెక్టులను అవమానించకండి' అని కేటీఆర్ అన్నారు. మిషన్ భగీరథ ద్వారా రూ. 37 వేల కోట్ల ఖర్చుతో ఇంటింటికి తాగునీరిచ్చినం. నల్లగొండలో ఫ్లోరోసిస్ సమస్యకు చెక్‌పెట్టినం. నీతి ఆయోగ్ కూడా మిషన్ భగీరథ ప్రాజెక్టును మెచ్చుకున్నది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మిషన్ భగీరథ ప్రాజెక్టును కూడా బద్నాం చేస్తున్నది. వేల కోట్లు వృథా చేసిండ్రని మాట్లాడుతున్నది. మిషన్ భగీరథ నిరర్థకమని అంటున్నది. కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. ఇది

భక్తజన సంద్రంగా శబరిమల..

-అటవీ మార్గంలో వెళ్లే భక్తులకువెసులుబాటు..!

టీ మీడియా, డిసెంబర్ 24, శబరిమల :
భక్తుల తాకిడితో శబరిమల కిటకిటలాడుతోంది. కొండ మొత్తం అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిపోతోంది. అయ్యప్ప స్వామిని దర్శించుకోవటానికి వస్తున్న భక్తులతో రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. శబరిమలకు తెలుగు రాష్ట్రాల నుంచేగాక వివిధ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. భక్తుల సంఖ్య అధికంగా పెరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఎరుమేలికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే వాహనాలు నిలిచిపోయాయి. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచే భక్తులు అవస్థలు పడుతున్నారు. రోజుకు లక్ష మందికిపైగా భక్తులు శబరిమలకు రావడం వల్ల తీవ్ర రద్దీ ఏర్పడిందని కేరళ దేవాదాయశాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ తెలిపారు. శబరిమలలో సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. శబరిమల అయ్యప్ప పవిత్ర కొండకు వెళ్లే మార్గాలు భక్తులతో కిటకిటలాడాయి. శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళుతున్న భక్తుల రద్దీ దేవస్థానం అధికారులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో వసతులు సరిపోవటం లేదు. పలువురు భక్తులు ఎరుమేలి నుంచి శబరివలకు పాదయాత్రగా పయనమవుతున్నారు. రద్దీని అదుపు చేసేందుకు పోలీసులు ఎరుమేలి వంటి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నారు. పంపా నుండి సన్నిధానం వరకు సాంప్రదాయ ట్రెక్కింగ్ మార్గంలో, చివరకు 18 పవిత్ర మెట్లను అధిరోహించే ముందు స్వాముల కోసం పొడవాటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అదే సమయంలో స్వామివారి దర్శనానికి గంటల తరబడి సమయం పడుతున్న క్రమంలో కొందరు భక్తులు స్వామివారి దర్శనం చేసుకోకుండానే వెనుదిరుగుతున్నారు. ఇదిలా ఉంటే, శబరిమల ఆలయానికి సంప్రదాయ అటవీ మార్గంలో ప్రయాణించే సమయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ముక్కుజి వద్ద ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అజుతక్కడవు నుంచి వెళ్లేందుకు అనుమతిస్తారు. ఇంతకుముందు, ఈ పాయింట్లలోకి ప్రవేశం వరుసగా మధ్యాహ్నం 2.30 మరియు 3.30 గంటలకు పరిమితం చేయబడింది.

'నో యువర్ కంట్రీ' కార్యక్రమం
విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ

టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో
ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక సమావేశం

టీ మీడియా, డిసెంబర్ 24,
ఖమ్మం: జిల్లా సకల ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశానికి ఉద్యోగ సంఘ నేతలు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దాదాపు పది సంవత్సరాల క్రితం సకలజనుల సమ్మె సమయంలో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులు ఆ తర్వాత 10 సంవత్సరాల అనంతరం ఈరోజు స్వేచ్ఛగా పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వివిధ రకాల ఉద్యోగ సంఘాల నుండి ప్రతి డిపార్ట్మెంట్ నుండి సమస్యలపై మెమోరాండం తీసుకొని బుక్ బైండింగ్ తయారుచేసి ముగ్గురు మంత్రులకు అందజేయాలని తీర్మానించటమైనది. ముగ్గురు మంత్రుల వద్ద సన్మాన కార్యక్రమానికి వారి వద్ద సమయం తీసుకొని త్వరలోనే జిల్లావ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. సన్మానంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయాలని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టి జి ఓ స్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ నాయకులుకొనిదేన శ్రీనివాస్ గంటంవల్లి శ్రీనివాసరావు, జైపాల్, శ్రీధర్ సింగ్, బాలకృష్ణ, వెంకట్రావు ప్రకాష్ ,విజయ్ఉపాధ్యాయ సంఘం నాయకులు విజయ్, రవి, పారుపల్లి నాగేశ్వరరావు మోత్కూరు మధు, శేఖర్, సూర్య ప్రకాష్ రావు, అనిల్ కుమార్, కనపర్తి వెంకటేశ్వర్లు, అంగనవాడి టీచర్ల సంఘ నాయకులు భవాని ,పద్మ హెూంగార్డు సంఘం నాయకులు రఫీ, పాషా, ఆశ వర్కర్ల సంఘం నాయకులు కరుణ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్, ఆర్టీసీ సంఘ నాయకులు అప్పారావు, రమేష్, బాబు, జగన్, జె కే కుమార్, వైద్య ఆరోగ్య సంఘ ఉద్యోగ సంఘ నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, కృష్ణారావు, వేణుగోపాల్, రమణ మన్మధరావు, ఏడుకొండలు, చందు జ్యోతి, నిర్మల, యశోదఐకేపి సంఘ నాయకులు సంపత్, ఉష సిపిఎస్ జిల్లా నాయకులు సంపత్ ఉష, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నాయకులుఎంవికేఎస్ ప్రసాద్ రెవెన్యూ అసోసియేషన్ నాయకులు వెంకన్నపోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటేష్ రావు డి ఏ ఓ సంఘ నాయకులు పుష్ప రాజ్ ఆల్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావుగవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు తాళ్లూరి వేణు ఈజిఎస్ నాయకులు మురళీకృష్ణఫైర్ సర్వీసెస్ నాయకులు రామారావులైబ్రరీ అసోసియేషన్ నాయకురాలు లలితకుమారినాలుగవతరగతిఉద్యోగసంఘనాయకులురమణ, వస%శీ%తరావు, అంజమ్మ, రవి, వెంకటేశ్వర్లు, బెగ్వలి, శేఖర్, రమంజనేయులు డ్రైవర్ల సంఘ నాయకులు వేణుగోపాల్, విశ్వేశ్వరావు హకీమ్ ,కోటేశ్వరరావుట్రెజరీ అసోసియేషన్ నాయకులు రవిచంద్ర ప్రవీణ్వీరితోపాటు వీవిధ డిపార్ట్మెంట్ల ఫోరంల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలో రాణించిన క్రీడాకారుడు

- ఉపాధ్యాయుని అభినందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో : వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి నివాసంలో బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల విద్యార్థి దినేష్ సాగర్ (అండర్ -14) బాలుర విభాగం 67%ష్ట% స్కూల్ గేమ్స్ ఇంటర్ డిస్ట్రిక్ హాకీ ఛాంపియన్షిప్ కామరెడ్డి జిల్లా ఇందిరా గాంధీ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టులో పాల్గొన్నారు , ఈ సందర్భంగా విద్యార్థి దినేష్ సాగర్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దయానంద్ ని వనపర్తి నియోజకవర్గ శాసన సభ్యుడు తూడి మేఘా రెడ్డి అభినంది%శీ%చారు. వ్యాయామ ఉపాధ్యాయులు దయానంద్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో క్రీడలు, క్రీడాకారుల సమస్యలు, క్రీడల అభివృద్ధి లో కొరత ఉంది. కొంత మంది అధికారుల లోపం కూడా కాస్త ఉందని తెలిపారు. వనపర్తి లో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఐక్యత తో ఉంటూ క్రీడలలో వనపర్తి ప్రాంతాని స్పోర్ట్స్ హబ్ గా మారుస్తారని ఆశిస్తున్నాం. క్రీడాకారులకు క్రీడా ప్రాంగణాలలో సరైన వసతులు కల్పించాలని, వనపర్తి పట్టణంలో రెండు స్టేడియం లు క్రీడాకారులకు త్వరలో అందుబాటు లకు తీసుకు రావాలి తెలిపారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్పందిస్తూ క్రీడలు , క్రీడాకారుల సమస్యల పై అధికారులతో సమావేశం నిర్వహిస్తం, విద్యాతో పాటు వనపర్తిలో క్రీడల అభివృద్ధిలో తగిన ప్రాధాన్యత ఖచ్చితంగా ఉంటుందని తెలిపారు.

ప్రపంచ కప్ కరాటే విజేతను సన్మానించిన ఎమ్మెల్యే

- మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో : వనపర్తి మండలం చీమనగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పు తండాకు చెందిన విలాస నాయకుడు ఈనెల 23న రష్యాలోని ఖజార్ హాస్టల్లో నిర్వహించిన ప్రపంచ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న యువకుడు తమ ప్రతిభ కనబరిచి మొదటి విజేతగా నిలిచాడు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం తన నివాసంలో క్రీడాకారుడికి సన్మానం చేశారు.వలస కూలీలైన తల్లిదండ్రులు హీర్యా నాయక్, చిట్టెమ్మలు కష్టపడి తమ కుమారుడు విలాస్ ను చదివించారని వారికి గొప్ప పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి క్రీడాకారుడికి సూచించారు.క్రీడలతో తల్లిదండ్రులతో పాటు పుట్టిన ఊరు మండలం, జిల్లా రాష్ట్రానికి, సైతం మంచి పేరు తీసుకురావచ్చునని యువత చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు.

తైక్వాండో విజేతలను అభినందించిన ఎమ్మెల్యే

- తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ 22వ తేదీలలో తాండూర్లో నిర్వహించిన అండర్ 14-17 బాలబాలికల తైక్వాండో పోటీలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదివారం అభినందించారు.వనపర్తి పట్టణ తైక్వాండో అసోసియేషన్ తరపున మొత్తం 14 మంది పోటీలలో పాల్గొనగా అందులో 8 మంది విద్యార్థులు విజయం సాధించారని జిల్లా కార్యదర్శి ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ విద్యార్థులకు మాస్టర్స్ మహేష్, స్వామి, వెంకటేష్, కిషన్, శివ,కృష్ణాలు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సహకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుపైనే కాకుండా క్రీడలపై దృష్టి సారిస్తే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది ఉన్నత స్థాయిలో ఎదగవచ్చునని ఆయన పేర్కొన్నారు.

మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

టీ మీడియా, డిసెంబర్ 24, మహానంది:

ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. తెల్లవారుజామునే పలు ప్రాంతాలకు చెందిన భక్తులే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు మహానందికి తరలివచ్చారు. కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. స్వామి అమ్మవార్లకు అభిషేకము, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు.
అనంతరం వినాయక, గరుడనంది, కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడింది.

క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

- మండలం అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని

టీ మీడియా, డిసెంబర్ 24, మహానంది:

లోక బాంధవుడుగా కీర్తిగాంచిన ఏసుక్రీస్తు అవతరించిన పవిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ పండుగ జరుపుకొంటున్న క్రైస్తవ సోదర, సోదరీమణులకు మహానంది మండలం అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడని, గొప్ప శాంతి దూత అని పేర్కొన్నారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. మహానంది మండలంలోని క్రిస్టియన్ సోదరసోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడల్లో రాణించాలి.. కీర్తి ప్రతిష్టలు సాధించాలి

- ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉంది

- ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్

టీ మీడియా, డిసెంబర్ 24, చింతూరు :

క్రీడల్లో రాణించాలి గ్రామానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉందని ప్రముఖ ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్ యువత ఉద్దేశించి మాట్లాడినారు. సకీనా మెమోరియల్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమాల్ ఖాన్ మాట్లాడుతూ నేటి యువకులు అనేక రకాల దురలవాట్లకు లోన్ అవుతూ ఇటు సమాజానికి అటు కుటుంబానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు వారిలో మంచి అలవాట్లను మరియు క్రీడా స్ఫూర్తిని నింపి దేశానికి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలను తీసుకువచ్చేందుకు దోహదపడతాయన్నారు. రోజురోజుకి బాల్యంలో పిల్లలకు ఆటల దూరమై అనారోగ్య పాలవుతూ ఆయుష్ తగ్గిపోతుందని ఆటలు పిల్లల్లో మంచి ఆరోగ్యాన్ని కలిగించే విధంగా ఉండేవని కేవలం విద్య మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆటలు ఆడాలని అన్నారు. యువతను ప్రోత్సహించాలని ప్రోత్సహకాలు ప్రతి ఒక్కరూ తన వంతు సహాయంగా ఉన్నదాంట్లో ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ యువతను ముందుకు నడపాలని రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన భావితరాలను అందించాల్సిన కనీస బాధ్యత నేటితరంపై ఉందన్నారు. తన వంతు సహాయంగా యువకులు కోరిన వెంటనే వారికి ఆర్థికంగా క్రీడా సామాగ్రి రూపేనా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు క్రీడలపై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమల. చింతూరు ఎస్సై శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అహమ్మద్ అలీ. సిపిఎం మండల కార్యదర్శి సేసం సురేష్. ఎర్రం శెట్టి శ్రీనివాసరావు. తెలుగుదేశం నాయకులు ఏం డి. జహంగీర్. మల్లెల్లి వెంకటేశ్వరరావు. వైసిపి నాయకులు రామలింగారెడ్డి. జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు మెమోరియల్ షకీనా సన్స్ అక్బర్. శోకత్ అలీ. హసన్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం - ఆచరణీయం

మానవాళికి క్రీస్తు శాంతి సందేశం స్ఫూర్తిదాయకం

- క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ఎంపీ నామ క్రిస్మస్ శుభాకాంక్షలు

టీ మీడియా, డిసెంబర్ 24, ఖమ్మం బ్యూరో :

లోక్ రక్షకుడు యేసుక్రీస్తు జన్మ దినం సందర్భంగా తెలంగాణా రాష్ట్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యంత ప్రియమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఆనందోత్సాహాలతో మిక్కిలి వేడుకగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ అందరి ఇళ్లలో ప్రేమ, ఆప్యాయతలు, సుఖ సంతోషాలు నింపాలని అన్నారు. ప్రేమ, కరుణ, దయ,సహనం, క్షమాపణ, ప్రాయశ్చిత్త%శీ%, సేవాభావం, విలువలు ద్వారా సమస్త మానవాళికి శాంతి సందేశంతో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. మానవత్వ పరిమళాలు వెదజల్లే క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరనీయ మని అన్నారు. జీసస్ జన్మించి నేటికీ రెండు వేల ఏళు ళ్ళ దాటినా కారుణ్యమయుడిగా, దాయామయుడిగా ఆరాదనలు అందుకుంటు న్నారని తెలిపారు. .ప్రతి వ్యక్తి సత్యం,విశ్వాసం, నిరీక్షణ, దాతృత్వం, సహనం, వినయం, స్వచ్ఛత, విధేయతతో జీవించాలని క్రీస్తు మానవాళికి బోధించారన్నారు. యేసు అంటే రక్షకుడు అని అర్థం అని, క్రైస్తవులు ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావిస్తారని, ఆహ్లాదపూరితంగా పండుగ సంబరాలు జరుపుకోవాల న్నారు.

ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం

- ఎమ్మెల్యే తలసాని

టీ మీడియా, డిసెంబర్ 24, హైదరాబాద్ :

ప్రపంచం మొత్తం గొప్పగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో క్రైస్తవ ప్రముఖుల సమక్షంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చర్చి పాస్టర్లు ఆయనకు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. డిసెంబర్ నెల మొత్తం క్రిస్మస్ వేడుకలతో చర్చిలు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తారని వివరించారు. ప్రతి ఒక్కరు ఏసు చూపిన సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలను లక్ష్మి, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, పాస్టర్లు శ్యాంసన్, విజయ్, క్రైస్తవ ప్రముఖులు ప్రాంక్లిన్, ప్రశాంత్, రాజ్ గోపాల్, దాస్, విలియమ్, జయరాజ్, మనోహర్, టోనీ, పాల్, రాజన్ స్మిత్, జేరాల్డ్ జోసెఫ్, సాల్మన్, అలెగ్జాండర్, డిసిల్వా, సదాయ్ రాజ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, వెంకటేషన్ రాజు, ఆకుల హరికృష్ణ, నాయకులు శ్రీహరి, లక్ష్మీపతి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

31 కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ

-మండలంలో విస్తృత పర్యటన

టీ మీడియా, డిసెంబర్ 24,నేలకొండపల్లి:

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 31 కుటుంబాల వారిని పరామర్శించారు. గువ్వల గూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం రాజేశ్వరపురం, శంకరగిరితండా, ముటాపురం, చెన్నారం, మంద్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రాపురం, నేలకొండపల్లి గ్రామాల్లో మృతుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడోద్దని మీ పొంగులేటి శీనన్న అండగా ఉంటారని అభయం ఇచ్చారు. రాష్ట్ర మంత్రిగా శీనన్న అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తారని, ఏ సాయం కావాలన్నా వచ్చి నేరుగా కలవ వచ్చని ధైర్యం చెప్పారు. నూతన జంటకు ఆశీర్వాదం..:లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపునేని రామకృష్ణ నివాసానికి వెళ్లి నూతన వివాహ జంట అయిన కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో..లి నాయకులు కొడాలి గోవింద్, ఎంపీపీ వజ్జా రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, గుదిమళ్ళ మధు, బెల్లం కృష్ణమూర్తి, బెల్లం వాసు, జావా కృష్ణమూర్తి, మామిడి వెంకన్న, బోయిన వేణు, జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుని కుటుంబానికి చేయూతనిచ్చిన స్నేహితులు

టీ మీడియా, డిసెంబర్ 24, పెద్దపల్లి :

సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామానికి చెందిన బూత్కూరి శ్రీనివాస్ ఇటీవల మరణించగా వారితో పాటు కనుకుల హర్షా హై స్కూల్ లో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి స్నేహితులు వారి కుటుంబానికి చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ఆత్మశాంతి చేకూరాలని, కుమార్తెకు 60000 (అరవై వేల రూపాయలు) పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. హర్ష స్కూల్ చదివిన తోటి విద్యార్థులు మాట్లాడుతూ.. వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆపద వచ్చిన మా వంతు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు పాల్గొన్నారు.

ఊడిన ఆర్టీసీ బస్సు చక్రాలు..

-తప్పిన పెను ప్రమాదం

టీ మీడియా, డిసెంబర్ 24, హనుమకొండ:

కరీంనగర్ %--% వరంగల్ జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. హుజూరాబాద్ నుంచి హనుమకొండకు వెళ్తుండగా.. ఎల్కతుర్తి శివారులో ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. సమీపంలోని పంటపొలంలోకి బస్సు చక్రాలు దూసుకెళ్లాయి. ఈఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును నిలువరించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఓవర్‌లోడ్ వల్లే బస్సు చక్రాలు ఊడినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో బస్సులు 80 మంది ఉండగా, పలువురికి స్వల్పగాయాలయ్యాయి.

గోడు వినిపించదా.. అంగన్వాడీల ఆవేదన

టీ మీడియా, డిసెంబర్ 24, ఆదోని(కర్నూలు) :

ఇచ్చిన హామీలను నెరవేర్చాలని న్యాయబద్ధంగా సమ్మె చేస్తున్న తమ గోడును ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దారుణమని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం ముందు 13వ రోజు సమ్మె సందర్భంగా అంగన్వాడీల వర్కర్స్ చేవిలో పూలు పెట్టుకోని నిరసన తెలిపారు. ఈ నిరసనలో సీఐటీయు సీనియర్ నాయకులు బి.మహానంద రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలని, పెన్షన్స్ సౌకర్యం చివరి జీతంలో 50 శాతం ఇవ్వాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, సూపర్వైజర్ ప్రమోషన్‌కు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీసులో చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, వేతనంతో కూడిన లీవ్ సౌకర్యం కల్పించాలని, మెనూ ఛార్జీలను పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్ సెంటర్ అద్దెలు టిఏ బిల్లులు ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రూపాలలో అంగన్వాడీలు నిరసన చేస్తున్న ప్రభుత్వం మొద్దునిద్ర గావ్యవహరించడం తగదన్నారు. చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, అజీమ్ ఖాన్, ఎఐటియుసి పట్టణ నాయకులు టి వీరేష్, విజరు అంగన్వాడీ వర్కర్లు పద్మా, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ, అంగన్వాడీలు వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మహిళల టెస్టు క్రికెట్లో ఆసీస్‌పై భారత్ ఘనవిజయం

టీ మీడియా, డిసెంబర్ 24,ముంబై:

వేదికగా జరిగిన ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో భారత మహిళలు ఘన విజయం సాధించారు. ఈ టెస్టులో ఆస్ట్రేలియా మొదట ఇన్నింగ్స్ లో 219 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో పూజా వస్త్రాకర్ 4, స్నేహ రాణా 3, దీప్తి శర్మ 2 వికెట్లతో సత్తా చాటారు. అనంతరం టీమిండియా మహిళలు తమ తొలి ఇన్నింగ్స్ లో అదరగొట్టారు. ఓపెనర్లు షెఫాలీ వర్మ (40), స్మృతి మంథన (74) తొలి వికెట్‌కు 90 పరుగులు జోడించి శుభారంభం అందించారు. రిచా ఘోష్ 52, జెమీమా రోడ్రిగ్స్ 73, దీప్తి శర్మ 78, పూజా వస్త్రాకర్ 47 పరుగులు చేయడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 406 పరుగుల భారీ స్కోరు సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 261 పరుగులకే కుప్పకూలింది. స్నేహ రాణా 4, రాజేశ్వరి గైక్వాడ్ 2, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 2 వికెట్లు తీశారు. దాంతో, 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత మహిళల జట్టు కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంథన (38 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్ (12 నాటౌట్) జట్టును గెలిపించారు.

నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

-ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టీ మీడియా, డిసెంబర్ 24,ఆత్మకూరు:

పట్టణంలోని తోటగేరిలో ఉన్న శ్రీ పద్మావతి హైస్కూల్‌లో 1997-98 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపల్లి ఎంఇఒ-2 ఇనాయతుల్లా మాట్లాడుఊ 25 సంవత్సరాల తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందనారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పి.ఆశ మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా గత 30 సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్జులందరికీ తమవంతుగా గురువులను గౌరవించి కృతజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఇంతియాజ్, లోకేంద్ర, దివాకర్, దిలీప్, గోకారి, అన్వర్, శ్రీధర్ తదితరులు గురువులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, రామారావు, సూర్య నారాయణ, నాగేశ్వర రాజు, సురేంద్ర, అహ్మద్ హుస్సేన్, బాషా, గౌస్ బాషా, మధు తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ ఘాట్ వద్ద సీఎం జగన్ ఘన నివాళి

టీ మీడియా, డిసెంబర్ 24, కడప :

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదివారం ఉదయం ఇడుపులపా యి, వైఎస్ఆర్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా కడప జిల్లా ఇడుపులపాయకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ రెండవ రోజు ఇడుపులపాయలోని డాక్టర్ వైయస్ఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు ఆదిమూ లపు సురేష్, ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, ఎంఎల్సీ రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు పాల్గొనగా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమ ర్నాథరెడ్డి, ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్ బాబు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ హేమచంద్రారెడ్డి, పరిశ్రమలశాఖ ముఖ్య సలహాదారు రాజోలి వీరారెడ్డి,తదితరులు దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ఆర్ కు నివాళులు అర్పించారు.

సర్వమత దేవుళ్లకు అంగన్వాడీ వర్కర్లు పూజలు

టీ మీడియా, డిసెంబర్ 24, మహానంది:

మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 13వ రోజు అంగన్వాడి కార్యకర్తలు సర్వమత దేవుళ్లకు పూజలు నిర్వహించి ఆదివారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 రోజులుగా తాము నిరవదిక సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం కనికరించడం లేదని, దేవుళ్ళారా తామైనా మాపై కనకరించాలంటూ ప్రార్థనలు నిర్వహించి వేడుకున్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, న్యాయబద్ధంగా సమ్మె చేస్తున్న, తమ గోడును ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దారుణమని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సావిత్రి, సరస్వతీ, లక్ష్మి, కొండమ్మ, చంద్రలీల, లక్ష్మీనారాయణమ్మ, నాగమ్మ, కళావతి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌లో చిక్కుకున్న ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 24, హైదరాబాద్ :

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత లిఫ్ట్‌లో చిక్కుకున్నారు. బోయిన్‌పల్లిలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఆమె వెళ్లారు. ఆ క్రమంలోనే లిఫ్ట్‌లోకి ఎక్కారు. ఓవర్ లోడ్ కారణంగా ఉన్నట్టుండి లిఫ్ట్ కిందకు పడిపోయింది. ఎమ్మెల్యే లిఫ్ట్‌లోనే ఉండిపోవడంతో అందరూ కంగారుపడ్డారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే లిఫ్ట్ డోర్స్ బ్రేక్ చేశారు. అందర్నీ బయటకు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే సేఫ్‌గా బయటకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

టీ మీడియా, డిసెంబర్ 24, చింతూరు :

నాలుగవ రోజు మోతుగూడెం గ్రామపంచాయతీ, తులసిపాక గ్రామపంచాయతీ లో నిర్వహించడం జరిగింది. ఏరా నాలుగు మండలాల వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సోడి రమేష్ నోముల సత్యనారాయణ నిర్వహించడం జరిగింది. తులసి పాక గ్రామపంచాయతీ సర్పంచి గారైనటువంటి కారం కన్నా రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వికసిత్ భారత సంకల్పయాత్రకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య అదేవిధంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్టిబాబు ఈరోజు తులసిపాక గ్రామంలో జల్జీవన్ మిషన్స్ ద్వారా రెండు లక్షల రూపాయలతో ఇంటింటికి నీటి కొళాయి సదుపాయం కల్పించింది నరేంద్ర మోడీ అదేవిధంగా సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా నిర్మించినటువంటి అతి సుందరమైనటువంటి ఏకలవ్య మోడల్ స్కూల్స్ సుమారుగా తొమ్మిది కోట్ల రూపాయల

వృద్ధురాలికి రక్తదానం చేసిన యువకుడు

టీమీడియా, డిసెంబర్ 24, రామకృష్ణాపూర్ :
క్యాతనపల్లి మున్సిపాలిటీ గద్దెరాగడికి చెందిన రాజమ్మ అనే వృద్ధురాలు రక్త బలహీనతతో బాధపడుతుండగా ఆమెకి అత్యవసరంగా %శీ%ం పాజిటివ్ రక్తం అవసరం అని స్థానిక రామకృష్ణాపూర్ సింగరేణి ఆసుపత్రి వైద్యులు తెలపగా వృద్ధురాలి కుటుంబ సభ్యులు కడగొండ సాయికుమార్ మిత్రబృందం సభ్యులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి రక్తదాత ముత్తమల్ల భువనేశ్వర్ ను ఆసుపత్రికి తీసుకువెళ్ళి రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి ఆపద ఉన్న ప్రతి ఒక్కరికీ మా మిత్రబృందం అందుబాటులో ఉండి తగిన చేయూతను అందిస్తామని, యువకులు రక్తదానం చేయడంలో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు శానగొండ రాజుకుమార్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు వితరణ

టీ మీడియా, డిసెంబర్ 24, చింతూరు :
భారత్ వికాస్ పరిషత్ (విజయవాడ) %డ% ఎస్ కే సి ట్రస్ట్ వారి సౌజన్యంతో, చింతూరు సేవాభారతి వారి ఆధ్వర్యంలో చింతూరు మండలం లోని ఎర్రగొండపాకల, కూనవరం మండలం లోని టేకులొద్ది కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు స్టెయిన్ లెస్ స్టీల్ సామాగ్రి, నిత్యావసర వస్తువులు సబ్బులు, దువ్వెన, అద్దం, బొట్టు బిళ్ళలు, కాటుక, రిబ్బన్లు. ఇవన్నీ కూడా ప్యాక్ చేసి కిట్టు రూపంలో అందజేయబడినవి. 120 కిట్లు వితరణ చేయడం జరిగింది. వీటితో పాటుగా పిల్లలకు పనికి వచ్చే కొన్ని దుస్తులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్సు, వేరు శనగ పప్పు ఉండలు వితరణ చేయడం జరిగింది. ఈ వితరణ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ (విజయవాడ) అధ్యక్షులు ప్రసాద్ ,కార్యదర్శి వెంకటరమణ, ఫైనాన్స్ సెక్రటరీ జగదీష్ గుప్తా, రామయ్య, మాధవ్, చింతూరు సేవాభారతి వైద్యులు డాక్టర్ గంగాధర ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపును పొందవచ్చు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో : ప్రతి విద్యార్థి ఉన్నత చదువులతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందవచ్చునని విద్యార్థులు చదువుతూపాటు క్రీడలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హలో జిల్లాల నుంచి హైదరాబాద్ షాద్నగర్ జడ్చర్ల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డి వరంగల్ నిజామాబాద్ నాగర్ కర్నూల్ గద్వాల నిర్మల్ మెదక్ ఆసిఫాబాద్ ఖమ్మం జిల్లాల నుంచి 1800 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని గెలిచిన ఓడిపోయిన విజేతలకే ఎక్కువ పట్టుదల ఉంటుందని ప్రతి ఒక్కరు గెలుపు ఓటములపై దృష్టి సారించకుండా కేడపై శ్రద్ధ వహించి విజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయ్ కుమార్, రెహమతుల్లా, శేఖర్, రాము, సురేందర్, రాఘవేంద్ర, నరేందర్, జంపన్నలతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలల్లో ముందంజలో ఉండాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో :
స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అన్ని విధాల సిద్ధంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.
కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్ద మందిరం మండలం ముందరి తండాలో ఏర్పాటుచేసిన సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు.
మొదటి నుంచి తనకు అండగా నిలిచి తన విజయానికి అహర్నిశలు కష్టపడిన ముందరి తండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ముఖ్య నాయకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.
నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రమించారని అలాంటి వారినందర్నీ గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ నాటికి తన వెంట ఉన్న ప్రతి ఒక్కరిని మర్చిపోలేనని స్థానిక సంస్థల్లోనూ వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని గ్రామాల్లోని నాయకుల సమాలోచనల మేరకే ముందుకు వెళ్లాల్సి ఉంటుందని ఆయన సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ జయంతి శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాయక్ గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

- తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో :
రోడ్డు ప్రమాదంలో చేయి విరిగిపోయిన నాగవరం గ్రామానికి చెందిన మంగలి సత్యమును ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాగవరంలోని తన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని మేలైన చికిత్స చేసుకోవాల్సిందిగా సూచించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పార్టీ పెద్దలు తదితరులు ఉన్నారు.

మంత్రి పొంగులేటి క్రిస్మస్ శుభాకాంక్షలు

టీమీడియా, డిసెంబర్ 24,ఖమ్మం :
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్టియన్లు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. నిరుపేదలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం క్రిస్మస్ బహుమతులు అందచేసినట్లు వారు చెప్పారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్లు

టీ మీడియా, డిసెంబర్ 24, మహానంది:
ప్యాసింజర్ పోగొట్టుకున్న పర్సును అప్పగించి ఆటో డ్రైవర్లు నిజాయితీని చాటుకున్నారు. ఆదివారం వినుకొండ తాలూకా, ఈపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం ప్రసాద్ మహానంది పుణ్యక్షేత్రంకు వస్తూ గాజులపల్లె రైల్వే స్టేషన్ వద్ద ఆటోను ఎక్కారు. మహానంది రాగానే ఆటోదిగి వెళ్ళిపోయాడు. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ మాలిక్ కు ఆటోలో నగదుతో కూడిన పర్సు కనిపించింది. వెంటనే మహానంది క్షేత్ర పరిధిలోని సమాచార కేంద్రం వద్దకు చేరుకుని, ఏజెన్సీ ఉద్యోగి మధు ప్రసాద్ కు విషయం తెలుపగా, ఆయన మైకు ద్వారా తెలపడంతో భక్తుడు అక్కడికి చేరుకుని తన పర్సును తీసుకున్నాడు. నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్లు మాలిక్, శేఖర్ బాబు, దానమయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 24, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలో 31 వ వార్డుకు చెందిన అమీనాభి అనారోగ్యం బాగు లేక మరణించడం జరిగింది. వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మృతిచెందిన కుటుంబానికి 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , కౌన్సిలర్ రాధాకృష్ణ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మహమ్మద్, సాజిల్, మనీర్, రియాజ్ జాంగిర్, అందరు కలిసి మృతిచెందిన అమీనాభి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

'నో యువర్ కంట్రీ' కార్యక్రమం

విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ

టీ మీడియా, డిసెంబర్ 24, జమ్మూ కాశ్మీర్:
నో యువర్ కంట్రీ కార్యక్రమం కింద దేశవ్యాప్త పర్యటనకు బయలు దేరిన విద్యార్థులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ మచ్చటించారు. జమ్మూ కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన 250 మంది విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సంభాషించారు. జమ్మూ కాశ్మీర్‌లోని దాదాపు అన్ని జిల్లాల నుండి వెనుకబడిన ప్రాంతానికి చెందిన 250 మంది విద్యార్థులు భారత దేశాన్ని సందర్శిస్తున్నారు. ఈ విద్యార్థులు ఇప్పటివరకు జైపూర్, అజ్మీర్, ఢిల్లీ ప్రాంతాలను సందర్శించారు. వతన్ కో జానో' కార్యక్రమం కింద ఆదివారం జమ్మూ కాశ్మీర్‌లోని 250 మంది విద్యార్థులు ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ విద్యార్థులతో ఫొటోలు దిగారు. విద్యార్థులతో చప్పట్లతో ప్రధానిమోదీకిఘనస్వాగతంపలికారు. విద్యార్థులఅలవాట్లు,అభిరుచులు,లక్ష్యాలగురించిప్రధానివెరాదీఅడిగితెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ వారితో ముచ్చటించారు. దీంతో పాటు దేశంలో విద్యా, ఉద్యోగ, క్రీడా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లో 'స్పోర్ట్స్ ఫర్ ఏఐఐ' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నట్లు మోదీ ప్రకటించారు.

నాలుగు జిల్లాలో మాత్రమే కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రజలు తీర్పునిచ్చారు

- మండలి చైర్మన్ గుత్తా

టీ మీడియా, డిసెంబర్ 24, నల్లగొండ :
పార్టీ అదేశిస్తే నల్లగొండ పార్లమెంట్ లేదా భువనగిరి పార్లమెంట్ నుంచి తన తనయుడు అమిత్ పోటీ చేస్తారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో నాలుగు జిల్లాలో మాత్రమే కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది మిగతా జిల్లాలలో న్యూట్రల్‌గా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేల మీద వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని చెప్పారు. బీఆర్ఎస్ ఒడిపోతదని అనుకోలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు సాధ్యం కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆస్తుల మీద స్వేదపత్రం విడుదల చేయడంతో బీఆర్ఎస్ పాలన ప్రయోజనాలు ప్రజలకు అర్థమవుతుందన్నారు. పార్లమెంటుపై పొగ బాంబ్ దాడి కేంద్రంలోని బీజేపీ పాలన లోపాలను స్పష్టంగా చూపించిందన తెలిపారు. ప్రభుత్వాలు రాష్ట్ర భవిషత్తు గురించి, అభివృద్ధి కోసం పని చేయాలి. ఆర్టీసీ బస్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ప్రభుత్వానికి రెండు వేల ఐదు వందల కోట్ల భారం పడుతుందని ఆయన తెలిపారు.

ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి

టీ మీడియా, డిసెంబర్ 24,నారాయణపేట:
జిల్లాలో కొద్దిసేపటి క్రితం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం నారాయణ పేట జిల్లాలోని మక్తల్ మండలం జక్లేర్ జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయ పడగా.. వారి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల ద్వారా సమా చారం అందుకున్న పోలీ సులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులు కర్నాటక, మహా రాష్ట్ర చెందిన వారిగా గుర్తిం చారు. ప్రమాదంలో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యా యి. యాక్సిడెంట్ కావడం తో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రేవంత్‌లో రాజన్నను చూస్తున్నాం

-మంత్రి కొండా సురేఖ

టీ మీడియా, డిసెంబర్ 24,హనుమకొండ:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలోని పాలనా సమర్థతను చూస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల సమస్యలు వినడంతోపాటు వాటి పరిష్కార చర్యలను వెనువెంటనే తీసుకునేవారని, సీఎం రేవంత్‌లో కూడా అవే పాలనా లక్షణాలు ఉన్నాయని అన్నారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేశారని, తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే విశ్వాసంతో ప్రజలు ప్రజావాణికి వినతులు సమర్పిస్తున్నారని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన దేవాదాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వలే ప్రతిపక్షాల గొంతు నొక్కే వైఖరి కాంగ్రెసది కాదని, ప్రతిపక్షాల సలహాలు, సూచనలను సహేతుకంగా స్వీకరిస్తామని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే మేడారం జాతరను విజయవంతంగా నిర్వహిస్తామని, ఆ బాధ్యతను తనకు అప్పగించడం ఆనందంగా ఉందని చెప్పారు..

సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో చంద్రపాల్ కు సన్మానం

టీ మీడియా, డిసెంబర్ 24, గోదావరిఖని :
సెంటినరీ కాలనీ రాణీరుద్రమదేవి క్రీడా మైదానంలో శనివారం నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఓసీపి-1 ఈపి అపరేటర్,గోదావరిఖని కి చెందిన చంద్రపాల్ ను ఆర్.జి-3 ఏరియా జి.ఎం సుధాకర్ రావు,అడ్రియాల ఏరియా జి.ఏం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. గత 30 సంవత్సరాలుగా కోల్ ఇండియా స్థాయి పోటీలలో హాస్య కళాకారుడిగా పలు బహుమతులు సాధించడమేగాక సింగరేణి కోసం పలు షార్ట్ ఫిల్మ్ లు, డాక్యుమెంటరీలు నిర్మించి, ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహణ బాధ్యతలు వహించి కళా రంగానికి ఎనలేని సేవలందించిన చంద్రపాల్ రానున్న మే నెలలో ఉద్యోగ విరమణ పొందనున్నారు. చంద్రపాల్ ను సన్మానించిన జి.ఏం లు ఉద్యోగ విరమణ తర్వాత కూడా సింగరేణికి కళా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్ బృందం ప్రదర్శించిన బ్యాంక్ లోన్ కామెడీ స్కిట్ అలరించింది. ఈ సన్మాన కార్యక్రమంలో అధికారులు రాధాకృష్ణ, రాజేందర్, రవీందర్ రెడ్డితోపాటు ఏరియా పర్సనల్ అధికారులు మారుతి, శ్రీహరి,సునీల్, రాజేశం,మతీన్, సమన్వయకర్తలు రమేష్,లక్ష్మణ్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

టీ మీడియా, డిసెంబర్ 24,ఎర్రుపాలెం:
కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతులు జమలాపురంలోని శ్రీ వే%శీ%కటేశ్వర స్వామి దేవస్థానాన్ని ఆదివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రాంగణంలోని గణపతి, ఆంజనేయస్వాములను దర్శించుకునున్నారు. అనంతరం అక్కడి ప్రాంగణంలోని పద్మావతి, అలివేలు మంగమ్మ, శివాలయంలో పూజలు చేసి, వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహం త్వరలోజరగనుండగా..గర్భగుడిలో స్వామివారి చెంత శుభలేఖను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉ%శీ%డాలని, ఖమ్మం ఉభయ జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమ%శీ% లో కాంగ్రెస్ నాయకులు డి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నీటి పారుదల శాఖ ఈఎన్సి వెంకటేశ్వర్లు, ఎస్ఈ సత్యరాజ్ చంద్ర తో సమీక్ష

- నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

టీ మీడియా, డిసెంబర్ 24, పెద్దపల్లి :
పెద్దపల్లి పట్టణంలోని ఆర్%డ%బి గెస్ట్ హౌస్ లో నీటి పారుదల శాఖ ఈ ఎన్ సి తో, ఎస్ ఈ తో సమీక్ష నిర్వహించి పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండించే పంటల కోసం ఎస్ ఆర్ ఎస్ పి %ణ83, ణ%86 కాలువల ద్వారా ఈ నెల 25 వ తేదీ నుంచి వార బందు ప్రకారం రైతులు వేసే పంటలకు నీరు ఇవ్వటం జరుగుతుంది. అని తెలిపారు. రైతు పంటల సాగు దృష్ట్యా గతంలో ఉన్నటువంటి 8 రోజుల నీటి పారుదలకు బదులుగా రేపటి నుండి మొదటి విడతగా 12 రోజులు నీటిని అందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

టీ మీడియా, డిసెంబర్ 24, అశ్వరావుపేట :
నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేట కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపం నందు ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు కొణిజర్ల ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల నియమావళి ప్రకారం జరిగిన ఈ ఎన్నికలలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు శీమకుర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ అధ్యక్షుడు పదవికి మాత్రం పోటీ నెలకొనగా జల్లిపల్లి గుప్తా తన సమీప అభ్యర్థి శీమకుర్తి సుబ్బారావు పై 57 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా మల్లికార్జునరావు గెలుపొందిన అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండలాధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం ఎప్పుడు ముందుంటుందని, నిరుపేద ఆర్యవైశ్యులను సంఘం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాదు, ముత్తా సుమాకర్,తోకల హరీష్, సత్యవరపు సంపూర్ణ, కలకోటి లక్ష్మీనారాయణ, కోరుకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమే పరిపాలన చేస్తుంది

టీ మీడియా, డిసెంబర్ 24, మహానంది:
వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యమే పరిపాలన చేస్తుందని నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు జె. లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం కుటుంబ సమేతంగా మహానంది పుణ్య క్షేత్రానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే కాక దేశ వ్యాప్తంగా రాజకీయాలలో మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు అన్నారు. అందుకు నిదర్శనం మొన్న కర్నాటక, నిన్న తెలంగాణాలో జరిగిన ఎన్నికలే నిదర్శనమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రా అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని, విభజన హామీల అమలుచేయడం జరుగుతుందన్నారు. రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ, వంట గ్యాస్ 5వందల రూపాయలకు ఇస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. అంతే కాకుండా మరికొన్ని అంశాలతో మెనిపెస్టోని తీసుకొని ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఎక్కడికి పోలేదన్నారు. దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని గద్దెనెక్కించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా చూడాలని కాంగ్రెస్ వాదులు సిద్ధమవుతున్నారని తెలిపారు. పాత వారంతా తిరిగి పార్టీలోకి రావాలని కోరారు. పునర్విభజన చట్టంలో ఉన్న హామీలన్నీ నెరవేర్చకుండ తుంగలో తొక్కి ఆంధ్ర ప్రజలను మోసగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలని పిలుపునిచ్చారు. దేశంలో రిజర్వేషన్లు తీసివేయాలనే కుట్రతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అంతకు ముందు శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించి నట్లు తెలిపారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో లక్ష్మీ నరసింహ యాదవ్ దంపతులకు వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మలు వేద మంత్రోత్సరణ మధ్య ఆశీర్వాదంచేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

- మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

టి మీడియా, డిసెంబర్ 24, హుజూర్ నగర్
: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, హుజుర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు హుజుర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవ సోదర, సోదరీమణులు పండుగలా ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని, యేసు క్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ, శాంతి అనే సుగుణాలను పాటిస్తే అందరి జీవితాలు సుఖశాంతులతో నిండుతాయని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని, శాంతి సౌభ్రాతృత్వం కరుణ క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని శానంపూడి సైదిరెడ్డి అన్నారు. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ప్రజలందరికీ సుఖ శాంతులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని హుజుర్ నగర్ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.

సస్ మానవుడిగా జన్మించిన రోజు క్రిస్మస్..

-వైసీపీ అరివెల్లి బలరాముడు

టి మీడియా, డిసెంబర్ 24,ఉండి (పశ్చిమ గోదావరి):
దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్ గా జరుపుకుంటున్నామని, క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజక వర్గ బీసీ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ అరివెల్లి బలరాముడు అన్నారు. క్రీస్తు జన్మించి నేటికీ 2 వేల ఏళ్ళు దాటిన కరుణామయుడుగా క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నారని అన్నారు. దుర్మార్గం ను